# జర్నలిస్ట్ నవీన్ గౌడ్ కుమారుడు మనోజ్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమంలో బ్రెడ్ పంపిణీ









యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : నవంబర్ వుదయం ప్రతినిధి : మోటకొండూరు మండలం చందేపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ సుదగాని మల్లేష్ గౌడ్ మనవడు సుదగాని మనోజ్ గౌడ్ ( జర్నలిస్ట్ సుదగాని శైలజ - నవీన్ గౌడ్ కుమారుడు ) పుట్టిన రోజు సందర్భంగా రాయగిరి లోని సహృదయ వృద్ధ అనాధాశ్రమంలో బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనోజ్ తండ్రి, వుదయం దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సూదగాని నవీన్ గౌడ్ మాట్లాడుతూ.... మా కుమారుడి పుట్టున రోజు వేడుకలు సహృదయ అనాథ ఆశ్రమంలో చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు వేడుకలు ఆశ్రమంలో జరుపుకోవడం వల్ల అనాధలకు భరోసా కల్పించిన వాళ్లకు అవుతమన్నారు. ప్రతి యేటా మా బాబు పుట్టినరోజు సంధర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కల్లెం వెంకటేశ్ గౌడ్, సదగాని లావణ్య - రాంబాబు గౌడ్, క్యూ న్యూస్, శనార్తి తెలంగాణ జర్నలిస్ట్, తెలంగాణ జర్నలిస్ట్ యునియన్ (టిజేయు) జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల్లో కార్తీక శోభ

## - పార్థీవ లింగం ఆకారంలో దీపాలంకరణ

పాపన్నపేట, ,నవంబర్29(వుదయం ప్రతినిధి): పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల దేవస్థానం నందు కార్తిక మాసం సందర్భంగా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు ఆలయ అర్చకులు ఆలయ ప్రాంగణంలో వివిధ రూపాలలో దీపాలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం పార్థివలింగం రూపంలో దీపాలను అలంకరించి అర్చకులు పార్థివ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలంకరణ చేసి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పూసుకుంట గ్రామంలో పర్యటించిన అధికారులు.



దమ్మపేట ,నవంబర్29(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని గవర్నర్ దత్తత గ్రామం పూసుకుంట గ్రామాన్ని మండల అధికారులతో కలిసి ఐటిడిఏ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా పూసుకుంట ఏ సమస్యలు ఉన్నాయి ఎలా అభివృద్ధి చేయాలో వారి నుంచి అడిగి తెలుసుకున్నారు, అక్కడ నివసించే ప్రజలకు ఎటువంటి సదుపాయాలు కావాలి, గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలి, వ్యవసాయ పరికరాలు ఎలాంటివి కావాలనే విషయంపై వారితో సమావేశం ఏర్పాటు చేసి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారు లు దమ్మపేట మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు


# పిట్ట వాలని చెట్టు.. కోనో కార్పస్

### ఈ చెట్ల గాలితో శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువ

### మానవాళితోపాటు పర్యావరణానికి ముప్పు

### కాలుష్యాన్ని పీల్చుకునే అడవులే కర్బన ఉద్గారాల కేంద్రంగా మారిపోతున్నాయా? కారణమెవరు

నకిరేకల్ నవంబర్ 29(వుదయంప్రతినిధి): చెట్లు ప్రగతికి మెట్లని పెద్దలు అంటారు. అన్ని రకాల చెట్లు మానవాళికి మంచి చేస్తాయంటే పొరపాటే. రాష్ట్రంలో అంతరించిపోతున్న అడవులు, చెట్లతో సరైన సమయంలో వర్షాలు పడటం లేదు. దీనితో గత రాష్ట్ర ప్రభుత్వం "హరితహారం" పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంల చేపట్టింది. పచ్చని చెట్లతో గాలిలోని ఆక్సిజన్ శాతం పెరిగి ప్రజల అనారోగ సమస్యలు దూరమవుతాయి. గత ప్రభుత్వం చెట్లను పెంచాలనే ఉద్దేశంతో విదేశాలలో నిషేధించబడిన మొక్కలైన ఈ కోనో కార్పస్ మొక్కలను నాటించారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరినప్పటికీ ప్రజలతో పాటు పర్యావరణానికి ఈ మొక్కలతో ప్రమాదమని నిపుణులు చెప్తున్నారు. ప్రమాదకరమైన మొక్కల్లో కొనో కార్పస్ ఒక్కటి. అందరికీ అర్థమయ్యేలా చెప్పాలంటే ప్రస్తుతం రోడ్లకు ఇరువైపులా, డివైడర్ల పైన, ఫంక్షన్ హాల్లో చల్లదనం, అందం, పచ్చదనం కోసం ఈ మొక్కలను విరివిగా పెంచేస్తున్నారు. అందం సంగతి అటు ఉంచితే వీటి వల్ల జరిగే నష్టమే అధికమంటున్నారు నిపుణులు. ఈ చెట్లకు "దుబాయ్ చెట్లు" అనే పేరు కూడా ఉంది. ఇవి ఎక్కువగా అమెరికా ఖండంలోని తీరప్రాంతాల్లో పెరుగుతాయి. ఈ చెట్లకి వేగంగా పెరిగే లక్షణం ఉంది. అలాగే పచ్చగా ,అందంగా శంకు ఆకారంలో కనిపిస్తుంది. వేగంగా, ఆకర్షణీయంగా పెరుగుతున్న ఈ మొక్కను నర్సరీల నిర్వాహకులు, ఇతర ల్యాండ్ స్కేప్ ఆర్టిస్టులు ఇండియాకు దిగుమతి చేశారనే ఆరోపణలున్నాయి. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వెంచర్లు ఆకర్షణీయంగా కనిపించేందుకు ఈ మొక్కలను వెంచర్ల చెట్టు పెంచుతున్నారు. రహదారులు అందంగా కనిపిస్తాయని ఉద్దేశంతో పల్లెల నుండి పట్టణాల వరకు డివైడర్లు, ఫుట్ పాతుల పక్కన ఈ చెట్లను పెంచుతున్నారు. ఏఈ మొక్కల వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువఏ కోనో కార్పస్ మొక్కల వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ చెట్ల పూల నుండి వచ్చే పుప్పొడి గాలిలో కలుస్తుంది. ఆ పుప్పొడి కలిసిన వాయువుని మనుషులు



పీల్చుకుంటే శ్వాసకోశ సమస్యలు రావడం జరుగుతుంది. ముఖ్యంగా శీతాకాలంలో ఈ సమస్య అధికంగా ఉంటుంది. పర్యావరణానికి, మానవాళికి హాని చేస్తున్నాయని పలు పరిశోధనలలో తేలడంతో పలుదేశాలు ఈ మొక్కలను నిషేధించాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అధిక సంఖ్యలో ఈ మొక్కలు నాటారు. వీటివల్ల జరుగుతున్న నష్టాలను గ్రహించిన తెలుగు రాష్ట్రాలు కోనో కార్పస్ మొక్కల పెంపకాన్ని నిలిపేశారని తెలుస్తుంది. ఈ మొక్కల కారణంగా పర్యావరణ సమతుల్యత కూడా దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ చెట్టు వేరు భూగర్భంలో 80 మీటర్ల వరకు వెళ్లి నీరును తాగేస్తుందని నిపుణులు చెప్తున్నారు. మానవాళితోపాటు పక్షులకు కూడా ప్రమాదం వాటిల్లే అవకాశాలున్నాయి.

ఈ మొక్కలపై సీతాకోకచిలుకలు సైతం వాలడం లేదని, జంతువులు కూడా ఈ మొక్క ఆకులు తినడం లేదని పరిశోధన స్పష్టం చేసిన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఈ మొక్కలు అటవీ ప్రాంతాల్లో పెరగడం వల్ల గడ్డి జాతి ఇతర కలుపు మొక్కలు పెరగడం కష్టమవుతుందని తద్వారా వన్యప్రాణులకు ఆహారం దొరకదంటున్నారు. తద్వారా వన్యప్రాణుల సంఖ్య తగ్గి మాంసాహార జంతువులకు కూడా ఆహారం దొరకని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ చెట్ల వల్ల ఇతర చెట్టు వేగంగా పెరగకపోవడంతో పక్షులకు గూళ్ళు ఏర్పాటు చేసుకోవడం కూడా కష్టతరంగా మారుతుంది. దీంతో సరైన ఆవాసం లేక పక్షుల పునరుత్పత్తి జరగక పక్షి జాతులు కూడా అంతరించిపోయే ప్రమాదం ఉందంటున్నారు. ఈ చెట్టు నుండి వచ్చే ఒక రకమైన వాసన మనిషికి వికారాన్ని కలిగిస్తుంది. ఏప్రజల ఆరోగ్యం కోసం ఈ చెట్లను తొలగించాలి? నల్లగొండ జిల్లా, నకిరేకల్-శాలిగౌరారం ప్రధాన రహదారిపై ఇరువైపులా ఈ చెట్లు ఉన్నాయి. మానవాళి ప్రాణాలను హరించే ఈ చెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఆర్ అండ్ బి అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి. వర్షాకాలం నేపథ్యంలో ఈ చెట్లను తొలగించి వాటి స్థానంలో వేప, కానుగ, పూల జాతి మొక్కలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

తెలంగాణతో పాటూ మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో కోనోకార్పస్‌పై విస్తృత చర్చ సాగింది. మహారాష్ట్రలో 'పుణె' నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే పబ్లిక్ పార్కులలో కోనోకార్పస్ మొక్కల పెంపకాన్ని చేపట్టొద్దని స్థానిక పర్యావరణవేత్తలు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో క్షేత్రస్థాయి పర్యటనల్లో, గ్రామపంచాయతీల నర్సరీల్లో పెంచుతున్న కోనోకార్పస్ మొక్కలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ హరితహారంలో భాగంగా ఎక్కువగా నాటుతున్నట్టుగా తమ దృష్టికి వచ్చిందని, విదేశీ జాతికి చెందిన ఈ మొక్క వల్ల పర్యావరణ, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, అందుకే వీటి పెంపకాన్ని ప్రోత్సహించవద్దని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమీషనర్ ఇటీవల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులకు లిఖిత పూర్వక ఆదేశాలు ఇచ్చారు.

# టాలెంట్ టెస్టుల ద్వారా విద్యార్థుల సామర్థ్యం పెరుగుతుంది..... ఎంఈఓ సలీం షరీఫ్



కోదాడ టౌన్ నవంబర్ 29(వుదయం) టాలెంట్ టెస్టుల ద్వారా పోటీ పరీక్షలు పట్ల విద్యార్థుల్లో అవగాహన సామర్థ్యం పెరుగుతుందనీ ఎం ఈ ఓ ఎండి సలీం షరీఫ్ అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల కోదాడ లో మండల స్థాయి గణితం టాలెంట్ టెస్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ టాలెంట్ టెస్టుల నిర్వహణ ద్వారా విద్యార్థులలో పోటీ పరీక్షల పట్ల అవగాహన, సామర్థ్యం మెరుగవుతుందని తెలిపారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు చేసిన కృషిని ప్రశంసించారు. మండల స్థాయి లో తెలుగు ,ఇంగ్లీష్ మీడియం విభాగాలలో విజేతలైన విద్యార్థులకు బహుమతు లు ప్రధానం చేశారు.

# పోలీస్ స్టేషను సందర్శించిన డి.ఎస్.పి



వెల్దండ నవంబర్ 29 (వుద యం ప్రతినిధి ) వెల్దండ పోలీస్ స్టేషన్ ను కల్వకుర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు శుక్రవారం సందర్శించారు ఈ సందర్భంగా సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై కురుమూర్తి లతో మాట్లాడారు పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు కేసులు పెండింగ్లో లేకుండా చూసుకోవాలని ఆదేశించారు శ్రీశైలం హైవే పై ఉన్నందున రోడ్డు ప్రమాదాల జరగకుండా మరియు శాంతి భద్రతల పరిరక్షణకు పలు సూచనలు సలహాలు అందజేశారు

# సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఇన్స్ పైర్ వైజ్ఞానిక ప్రదర్శన

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్, ,నవంబర్29(వుదయం ప్రతినిధి): విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఇన్స్ పైర్ వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేసామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ పట్టణంలోని వెస్లీ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి ఇన్స్ పైర్ వైజ్ఞానిక ప్రదర్శన-2024 అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరై విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు సైన్స్, గణితాన్ని ఇష్టపడి చదివి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. సమస్యకు పరిషారం చూపడానికి, నూతన ఆవిష్కరణలకు సైన్స్, గణితము దోహదపడుతాయన్నారు. ఇన్స్ ఫైర్ వైజ్ఞానిక విద్యార్థులు ప్రదర్శనలో చూపించిన అంశాలను వాటిని ప్రయోగాత్మకంగా అమలు చేసినప్పుడే ఫలితాలు ఉంటాయన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో 337 అంశాలలో విద్యార్థినీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుమల సుహాసిని రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ఎంఈఓ నీలకంఠం, జిల్లాస్థాయి వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ డిఎంహెచ్ఓ నిరంజన్ పదవి విరమణలో పాల్గొన్న డిఎంహెచ్ఓ



సూర్యాపేట నవంబర్ 29(వుదయం)డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ నిరంజన్ పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో డిఎంహెచ్ఓ కోటాచలం పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పదవి విరమణ తప్పనిసరి అని శేష జీవితం ప్రశాంతంగా గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం సుదర్శన్, యాతాకుల మధుబాబు, బొల్లేపల్లి భాస్కర్ రాజు, భూతరాజు సైదులు, చెరుకు యాదగిరి, ఇందిరాల రామకృష్ణ ,మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ ను విజయవంతంగా నిర్వహించాలి

## : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ వెస్ట్, నవంబర్ 29(వుదయం విలేఖరి)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 20 24 ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ చాంబర్స్ లో సీఎం కప్-2024 నిర్వహణపై అధికారులతో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కప్ ను గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో వివిధ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చే నెల (డిసెంబర్) 7, 8 వ తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుండి 12వ తేదీ వరకు మండలాల్లో, డిసెంబర్ 16 నుండి 21వ తేదీ వరకు జిల్లాస్థాయిలో వాలీబాల్, యోగ, అథ్లెటిక్స్, పేరా గేమ్స్, ఖో ఖో, ఫుట్బాల్, బ్యాడ్మింటన్, రెజ్లింగ్, హ్యాండ్ బాల్, సైక్లింగ్, టేబుల్ టెన్నిస్, లాండ్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, ఆర్చేరి, చెస్, జూడో, బేస్బాల్, నెట్ బాల్, సాఫ్ట్ బాల్, జిమ్నాస్టిక్స్ , కరాటే , టైక్వాండో, హాకీ, బాక్సింగ్, కిక్ బాక్సింగ్, బాస్కెట్బాల్, స్విమ్మింగ్, షూటింగ్, స్క్వాష్, బిలియర్స్, షూటింగ్ తదితర క్రీడల్లో షెడ్యూల్ ప్రకారం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులను భాగ్యస్వాములు చేయాలని, నిష్పక్షపాతంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రంలో వరంగల్ జిల్లాను అగ్రగామిగా నిలిచేలా చూడాలన్నారు. వరంగల్ లోని ఓ సిటీ స్టేడియం, చింతల్ మైదానంలో, దేశాయిపేట లోని సీకేఎం కళాశాల మైదానం తదితర ప్రాంతాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీ రవీందర్, డి ఎం హెచ్ ఓ సాంబశివరావు, డి వై ఎస్ ఓ సత్యవాణి, డిపిఓ కల్పన, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

## : వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

### ఎం జీ ఎం ఆసుపత్రి ఆవరణ లో అభివృద్ధి పనుల పరిశీలన...



వరంగల్ వెస్ట్, నవంబర్ 29(వుదయం విలేఖరి): వరంగల్ నగరం లో ఎం జీ ఎం ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి, మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎం జీ ఎం ఆసుపత్రి ఆవరణ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించిన కలెక్టర్ సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో కొనసాగుతున్న ఇందిరమ్మ క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించి ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణ లో నూతనంగా నిర్మించిన 6 ఓపి రిజిస్ట్రేషన్ కౌంటర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల పునరుద్ధరించి సుందరీకరించిన పేషెంట్ వెయిటింగ్ హాలు, వయోవృద్ధుల కోసం నిర్మించిన ఓపి గది తోపాటు రోగుల అవసరార్థం నిర్మించిన టాయ్ లెట్ల ను పరిశీలించిన కలెక్టర్ త్వరగా రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. డయాలసిస్ విభాగంలో నీటి కొరత వల్ల డయాలసిస్ జరగడం లేదని కలెక్టర్ దృష్టికి రోగులు తీసుకువెళ్లగా స్పందించిన కలెక్టర్ బోర్ వెల్ తో పాటు పైప్ లైన్ వేయించడం జరిగిందని ఇందుకు సంబంధించిన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి తక్షణమే డయాలసిస్ ప్రక్రియ మొదలు పెట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సూపరిండెంట్ డా.కిషోర్ కుమార్, ఆర్ ఎం ఓ లు మురళి, శ్రీనివాస్, శశి, డి ఎంసీ రేణుక తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# జీవిత బీమా రంగంలో ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్ వ్యతిరేకించండి.



ధర్మసాగర్ వుదయం ప్రతినిధి 2024 శుక్రవారం 29 దేశంలో పాలకవర్గాలు నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాల పేరుతో ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ పెట్టుబడిదారులకు విదేశీ పెట్టుబడిదారులకు నూరు శాతం ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంటును జీవిత బీమా సంస్థ లోకి ఆహ్వానించడానికి నేదునూరి రాజమౌళి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి మంజునాథ్ ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తినారు. శుక్రవారం రోజున ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా పిలుపులో భాగంగా వరంగల్ ఎల్ఐసి డివిజన్ ఆఫీసు ముందు ధర్నా కల్లూరి శ్రీనివాస్ కుముటం స్వామి సాధు నరేందర్ అధ్యక్ష వర్గంగా ధర్నా నిర్వహించడం జరిగినది . ధర్నా కార్యక్రమానికి అతిథులుగా హాజరైన నేదునూరి రాజమౌళి మంజునాథులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో జీవిత బీమా సంస్థను కొనసాగించాలని ఏజెంట్ల యొక్క సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది ప్రపంచంలో కార్మిక వర్గం ఇటీవల కాలంలో అనేక దేశాలలో వామపక్ష పోరాట శక్తితో కలిసి పోరాటాలు నిర్వహించి శ్రామిక వర్గ శ్రేయో రాజ్యాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. లాటిన అమెరికా దేశంలో విశాల వేదిక ఏర్పాటు చేసుకొని యముందు నాయకత్వంలో వామపక్ష కూటమి ఏర్పడిందని నేపాల్ లో శ్రీలంకలో శ్రామిక వర్గ శ్రేయో రాజ్యాలు ఏర్పడడం భారతదేశ కార్మిక వర్గానికి ఎంతో చోదక శక్తిగా నిలుస్తున్నాయన్నారు భారత పార్లమెంటులో మాత్రం భాజాపా ప్రభుత్వము కార్మిక ఉద్యోగ ఏజెంట్ల రైతు వ్యతిరేక విధానాల్ని అవలంబిస్తూ పెట్టుబడిదారి వర్గాలకు ఎర్ర తివాచీలు పరచడం ప్రభుత్వ రంగ సంస్థల్ని పళ్లెంలో పెట్టి అందజేయడం ఏజెంట్లు ఉద్యోగి కార్మిక వర్గంతో కలిసి ఐక్య పోరాటాలు చేసి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఏజెంట్ల కమిషన్ పెంచాలని క్లాబ్యాక్ కమీషన్ నిబంధనను రద్దు చేయాలని ఇన్సూరెన్స్ పాలసీలపై జిఎస్టి రద్దు చేయాలని 100% ఎఫ్డిఐ ని వెనక్కి తీసుకోవాలని బీమా సుగం, భీమా విస్తార్ బీమా వాహక్ ప్రతిపాదనను రద్దు చేయాలని డిమాండ్ చేసినారు ఎల్ఐసి ఏజెంట్లకు ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు దేశంలోని 19 కోట్ల పట్టాదారులకు పాలసీదారులకు బోనస్ పెంచి ఇవ్వాలని 14 లక్షల ఏజెంట్ల చార్టర్ ఆఫ్ డిమాండ్స్ ని వెంటనే ఆమోదించి ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ధర్నా కార్యక్రమంలో వరంగల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు తాళ్లూరి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి కాముటము స్వామి కోశాధికారి ముద్దు రమేష్ అశోక్ బాబు పొగాకు సారయ్య మార్ద గణేశు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీలో కేంద్ర బృందం పర్యటన





వర్ధన్నపేట నవంబర్ 29 (వుదయంప్రతినిధి):మున్సిపాలిటిలో కేంద్రం నుండి వచ్చిన సంక్షేమ పథకాలు పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా అమృత్ 2.0 నుండి చేసే పనులలో వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులను మరియ విధి విక్రయాస్తులు తీసుకున్న రుణాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ నందు ఆయుష్మాన్ భారత్ గురించి ఏ విదంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి మున్సిపల్ కమీషనర్ ఇ. సుధీర్ కుమార్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, హాస్పిటల్ సుపరిడెంట్ ,మెప్మా ఏ.డి.ఎం.సి వహిదా, మున్సిపల్ అధికారులు , రిసోర్స్ పర్సన్ లు తదితరులు పాల్గొన్నారు.

# అడవుల్లో అగ్ని ప్రమాద నివారణకు ముందస్తు చర్యలు : డిప్యూటీ రేంజ్ ఆఫీసర్

మెదక్, ( 2024 నవంబర్ 29 వుదయం ప్రతినిధి : రామాయంపేట ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని రుక్మాపూర్ గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం రామాయంపేట ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గీత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ... ఎండాకాలంలో అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని, ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అడవులను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇందు కోసం ప్రజలు సహకరించాలి కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గీత అగర్వాల్ తో పాటు బీట్ ఆఫీసర్ మధుబాల, స్కూల్ హెచ్ఎం పాల్గొన్నారు.



# గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం

**- సంవత్సరం గడవకముందే 51 మంది విద్యార్థుల ప్రాణాలు తీసుకున్న ప్రభుత్వం : రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్**



మెదక్, ( 2024 నవంబర్ 29 వుదయం ప్రతినిధి : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు శుక్రవారం స్థానిక బస్టాండ్ వద్ద గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆత్మహత్యలను నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సభ్యుడు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏ విధంగా ఆడుతుందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంది కనీస వసతులు లేక విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు. మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ తో ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు ఒకే సంవత్సరంలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురయ్యారు వారు మృత్యుని జయించి బతికారు ఒక సంఘటన జరిగి మరవకముందే ఇంకో సంఘటన జరుగుతుంది. ఈ రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ విద్యకు మంత్రి లేడు ఈ ప్రభుత్వం విద్యార్థుల గురుంచి అసలు పట్టించుకోవడం లేదు మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారు. ఎక్కడైనా ఏమైనా సంఘటన జరిగితే అధికారులు అస్సలు స్పందించడం లేదు అంటే ప్రాణాలు కోల్పోతేనే వీరు స్పందిస్తారా ఇప్పటికే 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అసలు కనీస సోయ లేకుండా ఎక్కడ పడ్డా గొంగడి అక్కడే ఉన్నట్లు వారి వ్యవహార శైలి కనిపిస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడైనా స్పందించి హాస్టల్ విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని కోరారు... లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు కొనసాగిస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హరి, సంయుక్త కార్యదర్శి అర్జున్, నవీన్, కార్యకర్తలు నరేందర్, శివా, నరేష్, దుర్గాప్రసాద్, ప్రణయ్, విక్రం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

## -జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్



సూర్యాపేట, హుజుర్నగర్ నవంబర్ 29(వుదయం) హుజూర్నగర్ బాలికల ఉన్నత పాఠశాలను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పదో తరగతిలో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. ఫిజికల్ సైన్స్ లో కొన్ని ప్రశ్నలు అడిగి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. 10వ తరగతి వార్షిక పరీక్షలలో ప్రతి విద్యార్థి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఉపాధ్యాయులు వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉదయం సాయంత్రం సమయాలలో ప్రత్యేక క్లాసులు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు వంట చేసే బియ్యాన్ని కలెక్టర్ పరిశీలించిన అనంతరం బియ్యంలో పురుగులు ఉన్నాయో లేదో పరిశీలించిన తర్వాత మాత్రమే వంటకు ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రద ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను దోచుకుంటున్న దళారులు.

**గ్రామాల్లో విచ్చలవిడిగా అక్రమ కాంటాలు.**
**పట్టించుకోని మార్కెట్ అధికారులు.**
**జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ.**



భూపాలపల్లి ,నవంబర్29(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనిగ్రామాల్లో మధ్యదళారులు అక్రమంగా కాంటాలు ఏర్పాటు చేసి పత్తి రైతులను దోచుకుంటున్నారని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దళారులు రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని గ్రామాల్లో చిల్లర కాంటాలు ఏర్పాటు చేసి సిసిఐనిర్ణయించిన మద్దతు ధరకంటే తేమ పేరుతో ఒక క్వింటాలు కు రెండు నుండి మూడు కిలోల వరకు తక్కువచేసి, మద్దతుధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామాల్లో చిల్లర కాంటాలు నిర్వహించకూడదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నా, యధేచ్చగా ఈ దందా కొనసాగుతుంది.

ఇంత తతంగం జరుగుతున్న మార్కెట్ అధికారులు పట్టించుకున్న పాపానపోలేదు. ఇకనైనా అధికారులు స్పందించి గ్రామాల్లో అక్రమంగా కాంటాలు నిర్వహిస్తున్న దళారుల పైన తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు..

# జయశంకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిభిరం





ఘట్కేసర్ : నవంబర్ 29/ వుదయం ప్రతినిధి : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి వికర్ సెక్షన్ కాలనీ లో శుక్రవారం రోజున జయశంకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేషనల్ ఆయుష్ మిషన్ ఆయుష్ గ్రామ్ వైద్య శిభిరన్ని వారి వైద్యబృందం వొచ్చి కాలనీ ప్రజలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది అని జయశంకర్ అసోసియేషన్ కమిటీ విలేకరులకు తెలియజేసారు. ఈ వైద్య శిభిరం ప్రతి నెల 4వ శుక్రవారం నాడు ఏర్పాటు చేస్తామని చెప్పారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జె ఏ పి స్ హోమియో మెడికల్ కాలేజ్ వైద్యులు క్యాంపు ఆపిసర్ ఎం. కె విశ్వంబర్ మరియు వైద్య బృందం ప్రణీత,సుమలత, శ్రవ్య,మౌనిక అశోక్ మరియు స్థానిక కౌన్సిలర్ సుర్వి సుధాలక్ష్మి శ్రీనివాస్ గౌడ్ మరియు జయశంకర్ అసోసియేషన్ అధ్యక్షులు కె కె ఉపేందర్,గణగాని శ్రీనివాస్,బోడిగే శ్రీనివాస్ కుంభం శాంతికుమార్ పబ్బు సంజీవ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ బాలలు రేపటి దేశ ప్రగతి లో బాగం కావాలి

- డాక్టర్ పెండెం కృష్ణ కుమార్



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : నవంబర్ వుదయం ప్రతినిధి : గ్రామీణ బాలలు రేపటి దేశ ప్రగతిలో బాగం కావాలని ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో విభిన్న పాత్రాభినయ కళాకారులు 4 సార్లు సాదించిన పర్యావరణ వేత్త, సమాజ సేవకులు, రచయిత డా పెండెం కృష్ణ కుమార్ అన్నారు. ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూర్ మండలంలోని ముత్తిరెడ్డిగూడెం మానస విద్యా మందిర్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని అనేక దేశ నాయకుల, శాస్త్రవేత్తల చిత్రపటాలు, మెడికల్ కిట్టు, వాటర్ క్యాన్ , వరల్డ్ మ్యాప్స్, గోడ గడియారం, క్లాత్ బాగ్స్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి జరిగితేనే దేశ అబివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రిన్సిపల్ ప్రియాంక మాట్లాడుతూ గ్రామాల్లో పాఠశాలల్లోని విద్యార్థుల శారీరక మరియు మానసిక ఆరోగ్యం పెంపొందించడానికి క్రీడా సామాగ్రిని ,దేశభక్తిని పెంపొందించడానికి దేశ నాయకుల పటాలను, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి శాస్త్రవేత్తల పటాలను, పర్యావరణ పరిరక్షణ అలవర్చడానికి క్లాత్ బ్యాగులను అందించడం శుభ పరినామం అని అన్నారు.ప్రస్తుత భారత దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు పొందిన వ్యక్తి పాఠశాలను సందర్శించడం విద్యార్థులలో ఎంతో స్ఫూర్తిని నింపిందని, భవిష్యత్తుకు ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని ,ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు వారి కృషి ఎంతో ప్రశంసదాయకమని, మెడికల్ రంగంలో వారు అందిస్తున్న సేవలు, అన్నదానాలు పేదలకు ఆపన్న హస్తంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ చైర్మన్ తీగల జయలక్ష్మి , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శారద, సంపూర్ణ, వినీత, శ్రీలత, నవ్య, కావ్య, సంతోష్, శ్రీదేవి, అనీఫ్, మమత, బాల జ్యోతి, దీపిక పాల్గొన్నారు.

# జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణం

## : మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్

మెదక్, ( 2024 నవంబర్ 29 వుదయం ప్రతినిధి : జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణమని మహిళల చైతన్యంతో దేశం అభివృద్ధి సాధ్యమని డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్ టౌన్ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో మహిళల రక్షణ, సైన్సు, మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ ప్రసన్నకుమార్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్



జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు, ప్రిన్సిపాల్ యాతిరాజ్ వల్లి, పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో లాండ్ అండ్ సర్వే ఉద్యోగులు

## పట్టుబడుతున్నా మారని అధికారుల తీరు

నిర్మల్, నవంబర్ 29 (వుదయం ప్రతినిధి)నిర్మల్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ లో ఉన్న ల్యాండ్ అండ్ సర్వే కార్యాలయంలో శుక్రవారం ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జూనియర్ అసిస్టెంట్ జగదీష్, అటెండర్ ప్రశాంత్ లు పట్టుబడ్డారు. వివరాలిలా ఉన్నాయి. నిర్మల్ పట్టణంలోని బుధవార్ పేటకు చెందిన సల్ల హరీష్ తమ భూమికి



సంబంధించి సేత్వార్ కోసం కార్యాలయానికి వచ్చాడు. ఐతే సేత్వార్ ఇచ్చేందుకు జూనియర్ అసిస్టెంట్ జగదీష్ రూ.10 వేలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈ క్రమంలో రూ. 10 వేలు రూపాయలు జగదీష్, అటెండర్ ప్రశాంత్ లు తీసుకుంటుండగా పట్టుబడ్డారు. ఇదిలా ఉంటే ఇటీవలే నిర్మల్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న షాకీర్ ఖాన్ అదే కార్యాలయంలోని ఉద్యోగి వద్ద నుండి రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ దాడుల్లో పట్టుబడ్డాడు. గతంలో మునిసిపల్ లో మేనేజర్ గా పనిచేస్తున్న గంగాధర్ కూడా ఏసీబీ దాడుల్లో పట్టుబడ్డారు. కాగా అంతకుముందు కార్మిక శాఖ అధికారిగా పనిచేస్తున్న సాయిబాబా, తన కుమారుడితో సహా ఏసీబీ దాడుల్లో దొరికారు. అంతకుముందు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్, తాత్కాలిక ఉద్యోగి పట్టుబడ్డారు ఇన్ని ఘటనలు జరుగుతున్నా లంచావతారుల తీరు మారడం లేదు. సాక్షాత్తు కలెక్టర్ కార్యాలయంలోనే ఉన్న ఈ ఉద్యోగి లంచం డిమాండ్ చేయడం, ఏసీబీకి పట్టుబడడం చర్చనీయాంశంగా మారింది.

# దీక్షా దివస్‌లో ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేసిన కొప్పుల

పెద్దపల్లిజిల్లా,నవంబర్29(వుదయం ప్రతినిధి): నవంబర్ 29వ తేదీని దీక్షా దివస్‌గా పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి, జిల్లా ఇంచార్జ్ కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2009లో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక మలుపుగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధుకర్, దాసరి మనోహర్ రెడ్డి, రఘువీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్ర ఉద్యమం శాంతియుతంగా ముందుకు సాగి విజయవంతమైందని కొప్పుల వివరించారు.



2006లో పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేసి, ప్రజల మద్దతుతో రెండు లక్షల మెజారిటీతో తిరిగి గెలిచిన కేసీఆర్ చరిత్రను గుర్తుచేశారు. ఉద్యమ స్ఫూర్తి పునరుద్ధరణ:ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలుపై ఉద్యమం అవసరం ఉందని, కేసీఆర్ దీక్ష స్ఫూర్తిని మరొకసారి ప్రజాస్వామికంగా ప్రదర్శించాల్సిన అవసరముందని కొప్పుల ఈశ్వర్ కార్యకర్తలకు సూచించారు.

# ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం కేసీఆర్..

- స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజు...
- ఉద్యమ క్షణాలతో తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకై పునరంకితమవుదాం....
- మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా దీక్ష దివస్....
-పాల్గొన్న మేడిపల్లి బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జక్కా. వెంకట్ రెడ్డి

మేడిపల్లి ,నవంబర్29(వుదయం ప్రతినిధి): భారత రాష్ట్ర సమితి పిలువు మేరకు మేడ్చల్ జిల్లా దుండిగల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇంచార్జ్ స్వామి గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు అధ్యక్షతన దీక్షా దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ తెగించినందునే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, పదేండ్లపాటు ఆయన పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి ఆదర్శంగా తీర్చిదిద్దారని పలువురు కొనియాడారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి..స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భంగా ఉద్యమ క్షణాలను నెమరేసుకొని మరోమారు తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకై పునరంకితమవుదామని పిలుపిచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే కాంగ్రెస్ నాయకులు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యేవరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు చామకుర మల్లారెడ్డి,కేపీ వివేకానంద్, మాధవరం కృష్ణారావు,బండారి లక్ష్మారెడ్డి,మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కవెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి,నందికంటి శ్రీధర్,జహంగీర్ పాషా, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,కార్పొరేటర్ కొల్తూరిమహేష్, నాయకులు లేతకుల రఘుపతి రెడ్డి, పీర్జాదిగూడ ప్రధానకార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి,మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్, నిర్మల,ప్రభు,సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్

గద్వాల నవంబర్ 29(వుదయం ప్రతినిధి ) విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ గద్వాల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి, మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు రోజు వడ్డిస్తున్న భోజనం, వంట సామాగ్రి, కిచెన్ షెడ్, స్టాకు గదులు, స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన బియ్యం, గుడ్లు, కూరగాయలు, పప్పు బియ్యం లను ఇతర సరుకుల నాణ్యతను, వాటి కాలపరిమితిని పరిశీలించారు. మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందజేస్తున్నారా? లేదా? ఈ రోజు మెనూ ప్రకారం ఏం చేశారని వంట సిబ్బందిని ఆరా తీశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలన్నారు. తాజా కూరగాయలు, నాణ్యత గల సరుకులను మాత్రమే వంటకు వినియోగించాలని సూచించారు. వంటశాల ప్రదేశం, వంట పాత్రలు ఎప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలు సరఫరా చేసినట్లయితే తీసుకోవద్దనారు. ప్రతిరోజూ ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలని మెస్ కమిటీ సభ్యులకు తెలిపారు. భోజన నాణ్యతలో నిర్లక్ష్యం చేయొద్దని ఉపాధ్యాయులకు, వంట వారికి సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక



శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా ఉంటోంది, మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ భవానీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ...

## జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

కోరుట్ల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు శుక్రవారం కథలాపూర్ మండలం కేంద్రంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు తరగతి గదులను వంటశాలను స్టోర్ రూంను తనిఖీ చేశారు ల్యాబ్ కంప్యూటరు పిల్లలకు అందిస్తున్న శిక్షణ తరగతులలో అడిగి తెలుసుకున్నారు ఫుడ్ ప్రొవిజన్స్ ని పరిశీలించారు నాణ్యమైన భోజనం బియ్యం ముడి సరుకులు నాణ్యమైనవి అందించాలి అలాగే పరిసరాల పరిశుభ్రత విద్యార్థుల ఆరోగ్యం గురించి తగు సలహాలు సూచనలు చేశారు భోజనం రోజూ వారి మెను ప్రకారం అందించాలని ఆదేశించారు అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ గ్రౌండ్ ఆవరణలో చెరువు మత్తడి నుండి వర్షాకాలం ఎక్కువగా నీరు వచ్చి గ్రౌండ్లో స్టోరేజ్ అవుతుందని పిల్లలకు ఇబ్బందిగా ఉందని అలాగే హాస్టల్ కి వెళ్లే దారిలో ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్ వెంటనే కావలిసిన మరమత్తులు ఐ మ్యాక్స్ లేట్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని టాయిలెట్లను శానిటేషన్ చేయించాలని విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు పాఠశాల నిర్వహణలో భోజన ఏర్పాట్లలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు ఆర్డీవో జివాకర్ రెడ్డి ఎమ్మార్వో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జె కె టైర్స్ షోరూంను ప్రారంభించిన హన్మంత్ రెడ్డి...



కుత్బుల్లాపూర్, నవంబర్ 29,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వాసులు రవి గౌడ్, భాస్కర్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న జె కె టైర్స్ నూతన షోరూంను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం రవి గౌడ్, భాస్కర్ గౌడ్ హన్మంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి, జీవిరెడ్డి, మైనారిటీ అధ్యక్షులు అంజాద్, మల్లిఖార్జున్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సేవా స్ఫూర్తి...



మెదక్, ( 2024 నవంబర్ 29 వుదయం ప్రతినిధి : మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలో శుక్రవారం జనరల్ బాప్టిస్ట్ మినిస్ట్రీస్ ( జి బి ఎం) సిద్దిపేట్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎరుకలు వాడలో బోరు వేశారు. ఇట్టి బోర్ వేయించడానికి స్వచ్ఛంద సంస్థ యాజమాన్యం జెస్సీ సిల్వనాస్, రవి వారి ప్రతినిధులు మా యొక్క గ్రామ పాస్టర్లు అచ్చంపేట వాస్తవ్యులు సత్యానందం పాస్టర్ వారి కుమారులు స్యామ్యూల్ పాస్టర్, జోన పాస్టర్ గార్ల ప్రోత్సాహంతో ఈ యొక్క నిరుపేద కుటుంబాలకు బోరు వేసి నీటి కొరత ను తీర్చారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ భక్తులు తలారి బాలయ్య, ముత్యాలు, యాట కృష్ణ, యశోద, గ్రామ మాజీ సర్పంచ్ చిలుక నాగరాజు, గ్రామ మత్స్యశాఖ అధ్యక్షులు అయ్యోరు లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ సిద్ది రెడ్డి గోవర్ధన్ రెడ్డి, గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరణం శ్రీనివాస్, కొరివి సురేష్, రవన్న బోయిన మల్లేశం గారు కనకట్ల యాదగిరి, కొరివి ముత్యాలు, కొరివి వెంకటేశం, ఎగడి బిక్షపతి, చింతకుంట నర్సింలు, ఆర్ ముత్యాలు, కే లక్ష్మణ్, పిట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని బిల్లా సుధీర్ రెడ్డి ఆశీర్వదించారు



రాయపర్తి నవంబర్ 29 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు ఎండీ మోహినొద్దీన్‌లి గ కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని బిఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి ఆశీర్వదించారు. వీరి వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సోషల్ మీడియా అధ్యక్షుడు ఆశ్రఫ్ పాషా, యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, మండల యూత్ నాయకులు ఎండీ మన్నానుతదితరులు పాల్గొన్నారు.

